www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 | సంచిక (Issue) : 161

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45

ఖమ్మం సిటీ

Khammam | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

39 Years of Excellence 1986-2024

Infinity Learn by Sri Chaitanya

తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...

IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థుల విశ్వరూపం

(మాదాపూర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లు)

ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

- 1 RANK — BIBASWAN BISWAS* — H.T. NO: 245058146 (SC)
- ఆలిండియా 3 RANK — SALLURI VIVEK — H.T. NO: 246133127 (SC)
- ఆలిండియా 4 RANK — VASANTA SRIRAJ — H.T. NO: 246162238 (ST)
- ఆలిండియా 5 RANK — HIMANSHU THALOR* — H.T. NO: 242050438 (OBC)
- ఆలిండియా 6 RANK — RAJDEEP MISHRA* — H.T. NO: 241016176
- ఆలిండియా 8 RANK — P V S D SAI MOHITH — H.T. NO: 246008172 (EWS)
- ఆలిండియా 9 RANK — M E VENKATA PARTHIV — H.T. NO: 246162250 (EWS)
- ఆలిండియా 10 RANK — A S S D B SIDHVIK SUHAS — H.T. NO: 246119101

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు

106 RANK ADITYA ADHANA | 112 RANK CHELLURI CHAKRADHAR | 120 RANK VAIDIK | 122 RANK POTTA NISWANTH | 123 RANK SREEKANTH M | 124 RANK AYUSH GANGAL | 125 RANK MANOJ SOHAN GAJULA | 135 RANK ANVESH SUBHAM PRADHAN | 142 RANK MEDIKONDURI AARYAN SRIRAM | 145 RANK KRISHNA AGRAWAL | 149 RANK VISHARAD SRIVASTAVA

150 RANK AKASH KUMAR | 152 RANK ARYAN GUPTA | 154 RANK BATCHU ADWAITH | 156 RANK AARUSH | 160 RANK ARCHIT RAHUL PATIL | 164 RANK ABHINAV V | 165 RANK MARADANA SAI SIVA LOCHAN | 167 RANK DORISALA SRINIVASA REDDY | 169 RANK KASAVAJJALA SAI SHREYAS | 172 RANK P NIKHIL CHANDRA | 175 RANK PALAGIRI SATHISH REDDY

178 RANK KRISH JAIN | 180 RANK SOHAM DANGE | 181 RANK YALAMARTHI SATYA SRI NEELESH | 183 RANK GADE V S S R K TEJAS REDDY | 185 RANK REDDI ANIL | 192 RANK MAVURU JASWITH | 204 RANK GUNTAKANTI SAI GOUTHAM | 206 RANK INAPAKURTI RAJESH | 207 RANK AIKLAVYAVEER SINGH RANA | 210 RANK GAUTHAM TATHANDA | 213 RANK T SAI DHEERAJ

214 RANK AKARSH RAJ SAHAY | 215 RANK YENDIKATLA TAGORE RAVINDRA SREE | 219 RANK SHREYAS ASTHANA | 223 RANK GURRAM HARI CHAITANYA | 224 RANK ARMAN SINGHAL | 227 RANK KUMARAKALVA PRABHAKAR REDDY | 228 RANK RACHIT AHUJA | 233 RANK KONDREDDY SAI HANEESH REDDY | 235 RANK MUDDA MANIKANTA PRUTHVI RAJ | 238 RANK JULAPELLY HANIKAR RAO | 242 RANK AVTANSH GARGYA

244 RANK SIDDU CHANDRA TEJA | 248 RANK INESH AGGARWAL | 249 RANK SALLURI VIVEK | 252 RANK GOLLA LEKHA HARSHAA | 253 RANK DESU G V N S ARYA CHARAN | 259 RANK PALAKSH GOYAL | 260 RANK DIVYAANSH PANKAJ NARKHEDE | 264 RANK ARNAV GARG | 274 RANK KODALI RAMANA GOPAL | 275 RANK SIDDHANT AGRAWAL | 283 RANK DHRUV GAUD

297 RANK SHREYAS BALLATIGI | 299 RANK ADITHYA A | 304 RANK SHUBHRADEEP PAUL | 308 RANK KUNTIMADDI HARI HARA TEJA | 311 RANK MD KHAJA GHOUSE MOHIUDDIN | 318 RANK SRUTARSHI TRIPATHI | 326 RANK DHANUKONDA SRINIDHI | 333 RANK MURARI GANESH SAI | 334 RANK GUNDA GNANESH | 339 RANK YASH VASHISHT | 353 RANK SIKHAKOLLI GURU SAI TEJA

355 RANK VENNELA NITHEESH KUMAR | 369 RANK YASHDEEP SINGH | 379 RANK ALAPATI PURNA PRITAM REDDY | 384 RANK TUSHAR | 393 RANK POLAMARASETTY KARUNYA | 395 RANK KESHAV NAVANDAR | 399 RANK ANNEPU SATWIK | 401 RANK RAMANATHI SRI HARINATH | 402 RANK KOTHA HARDHIK REDDY | 405 RANK BETHI PRIYESH REDDY | 406 RANK THORAT ARNAV GORAKSHNATH

410 RANK AVVARU YASASVI | 420 RANK ANNAREDDY VENKATA TANISH REDDY | 421 RANK SANVI JAIN | 431 RANK AILONI SAHASRANSH REDDY | 435 RANK GURNOOR SOHAL | 436 RANK RAMIREDDYGARI SURENDHAR REDDY | 440 RANK KUSUKUNTLA VISHAL REDDY | 454 RANK THAMATAM JAYADEV REDDY | 465 RANK ANJAN SINGLA | 467 RANK SHUBHAJEET DAS | 470 RANK KRISH NARSARIA

481 RANK ANURAG KISHOR PATIL | 484 RANK PRABHNOOR | 494 RANK VASANTA SRIRAJ | 495 RANK VISHRUT GURRALA | 508 RANK KANJULA SUMANTH REDDY | 509 RANK DEVESH MARYA | 519 RANK SATHVIK PRABHU | 522 RANK SANNAPUREDDY RAHUL REDDY | 525 RANK RAHUL RAO | 544 RANK NIKET GARG | 551 RANK KESHAV KAUSHIK

556 RANK LUKKA AKSHARA | 573 RANK SUVIT VISHWAKARMA | 579 RANK PANCHANENI ASHWIN RAO | 591 RANK SHOURYA AGARWAL | 599 RANK PULIGADDA SUHAS | 600 RANK GOLLAPALLI SURYA VENKATA MANIDEEP | 604 RANK CHIRUVELLA GAGAN CHANDRA SAI RAM | 617 RANK BOREDDY SRI SAI ABHINAV REDDY | 620 RANK LAKSHIT JAIN | 645 RANK SRINIVAS REDDY GUNTAKA | 647 RANK ADITYAVARDHAN SRIVASTAVA

658 RANK KAKUMANU DHANUSH | 662 RANK RACHIT TUSHARBHAI JANI | 670 RANK DASARI UPENDRA | 671 RANK KARTIK GOYAL | 685 RANK PEDAPROLU LAKSHMI KUSHAL | 690 RANK KOLLI SURYA SHASHANK | 693 RANK THOTA DHEERAJESWAR | 694 RANK MARISETTI SAI CHARAN | 696 RANK ISTESAM AHMED | 704 RANK MUTHYAPU MANVIK | 708 RANK CHESTA JAIN

712 RANK YERRAMAGARI RAM CHARAN GOUD | 713 RANK BOOSARAJU SACHIN | 714 RANK JALAGAM SAI RISHITH | 716 RANK SUJAL SATISH MOTAGI | 720 RANK THIRAPATI PRUDHVI REDDY | 724 RANK LAKSHAY KUMAR | 725 RANK BUGADA ROOPANSHA | 729 RANK KANAKALA JASWANTH KUMAR | 740 RANK PRIYAL PATEL | 764 RANK ADISH GUPTA | 767 RANK NANNAPANENI HARSHA KIRAN

772 RANK NITHISH B | 779 RANK BUDDA TANMAY | 780 RANK MOYYA HARSHA VARDHAN | 784 RANK AYUSH RAI | 787 RANK DOLLA SHRIRAM | 792 RANK KALLU VENKATA PRASUN | 795 RANK AARON JASON BAPTIST | 802 RANK KOLLI KARNAKAR REDDY | 803 RANK RAMALINGAM NAIDU ALLU | 804 RANK NEELA PRATHIK KUMAR | 807 RANK GOVINDU SIDHARTHA REDDY

808 RANK DHRUV MUNDRA | 809 RANK SAGARIKA SINHA | 813 RANK MOHAMMAD ASAD UR RAHMAN NISAR | 836 RANK ADITYA GARG | 838 RANK SWAMINATH SHIJU | 839 RANK PAKALA TARUN REDDY | 844 RANK ERANKI VENKATA JHANANI | 845 RANK VADDAMANU AAKASH AADHITHYA | 846 RANK PUNEETH NETTEM | 852 RANK KONCHADA HARSHITH SUBUDHI | 873 RANK CHALLARAPU ABHIRAM

874 RANK RISHABH PARWAL | 879 RANK KORADA JAYAVARDHAN | 880 RANK PATURI HEMANTH SAI | 891 RANK DHAIRYA GOYAL | 898 RANK M B THEJESSHWAR | 899 RANK VINAYAK CHANDRA SRIVASTAVA | 909 RANK LEKHYA PILLARIKUPPAM | 926 RANK RATTANDEEP SINGH PUAR | 928 RANK PENUGONDA VENKATA SRINIVAS | 929 RANK HARI SAI SRI TEJA DIKSHITH | 935 RANK PONNAGANTI PAVAN KUMAR

944 RANK KARRI VENKATA KARRENNA VYBHAV | 945 RANK RAMAGIRI SATHWIK | 973 RANK MUTHU S | 976 RANK NALLA NANDAN SANTOSH | 997 RANK NIHAR CHOUHAN | 998 RANK LAKKIREDDY DIXIT REDDY | 999 RANK TELAGAMSETTY MANIKANTA SAI | 1000 RANK PENMASANI SRINAADD

Congratulations

"T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

HYDERABAD
- BOYS RESIDENTIAL - 91000 65899 / 91774 22235 / 87126 00768 / 87126 00769
- GIRLS RESIDENTIAL - 91770 46533 / 91000 91871 / 89779 05063 / 89779 05064
- DAY SCHOLARS - 99486 76603 / 98661 08338

ALL INDIA / STATE RANKS	JEE MAIN-2024	JEE ADV-2024	AP EAPCET	TS EAPCET
<=2500	100%	100%	80%	80%
<=5000	100%	100%	60%	60%
<=10000	75%	75%	30%	30%
<=20000	50%	50%	20%	20%
SC/ST/PW BEST RANKERS	60%	60%		

*Best of one is taken into Consideration

Scan QR code for WEBSITE

ADMISSIONS OPEN
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
www.srichaitanyaknowledgehub.com

- KUKATPALLY : 91774 44352
- AMEERPET : 95151 11054
- KONDAPUR : 95151 11428
- VISAKHAPATNAM : 91774 44307
- DILSUKHNAGAR : 91774 44326
- HIMAYATNAGAR : 91774 44341
- TRIMULGHERRY : 91774 44837



భద్రాద్రికి పోటెత్తిన భక్తులు

- నిత్యకల్యాణంలో పాల్గొన్న 107 జంటలు
- రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

2

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



సంక్షేమ పథకాల

అమలులో రాజీపడం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 161 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: శే.ఉ.6.28, దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09, అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00, సూర్యోదయం: 5.44, సూర్యాస్తమయం: 6.45 | ఖమ్మం * 1

Khammam | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



గతేడాది బోనకల్ మండలంలో గాలి దుమారానికి నేలమట్టమైన మొక్కజొన్న పంట

రాష్ట్రంలో ప్రకటించిన ఉచిత పంటల బీమా పథకం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం నుంచే పంటల బీమా పథకం అమలు చేస్తామని ప్రకటించగా.. వరుస ఎన్నికల కోడ్‌తో పథకం అమలుపై కసరత్తు ముందుకు సాగలేదు. ఉచిత పంటల బీమా అమలుతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పంట దెబ్బతిని రైతులు నష్టపోతే బీమాతో రైతులకు ఎంతో కొంత ఉపయోగం కలుగుతుంది. కానీ వానాకాలం సీజన్ ప్రారంభమై రైతులు సాగు పనుల్లో నిమగ్నమమైనా పంటల బీమా పథకం అమలుపై ఇప్పటివరకు విధి విధానాలను ప్రభుత్వం ఖరారు చేయకపోవడంతో ఈ సీజన్‌లో ఈ పథకం అమలు ప్రశ్నార్థకమేన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

బీమా ధీమా దక్కేనా?

- పంటల బీమా పథకం కోసం రైతుల ఎదురు చూపు
- వానాకాలం నుంచే అమలు చేస్తామన్న ప్రభుత్వం
- ఎన్నికల కోడ్‌తో ప్రతిపాదనల దశలోనే ఆగిన వైనం
- కోడ్ ముగిసినందున పథకం అమలుపై ఆశలు

మధిర, జూన్ 9: గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉచిత పంటల బీమా పథకం అమలుచేస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక అందుకుతగ్గట్టుగా ఈ పథకం అమలు తీరు తెన్నులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశంపై పట్టుదలగా ఉండటంతో రైతుల్లో పంటల బీమాపై ఆశలు చిగురించాయి. రాష్ట్రంలో 1.30కోట్ల ఎకరాల్లో సాగవుతున్న పంటలకు ఈ పథకం వర్తింపజేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇందుకు చెల్లించాల్సిన బీమా ప్రీమియం మొత్తం ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఫసల్ బీమా యోజన పథకం ప్రయోజనాలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. ఇందుకు తగ్గట్టుగానే వ్యవసాయాధికారులతో, క్రాప్ ఇన్సూరెన్స్ కంపెనీలతో రాష్ట్రస్థాయిలో చర్చలు జరిపారు.

పథకం అమలులో బయోమెట్రిక్ ప్రతిపాదన

జిల్లా, మండల స్థాయిలో వ్యవసాయాధికారులను పథకం అమలులో ఉండే ఇబ్బందులపై సలహాలు, సూచనలు స్వీకరించారు. పథకం పకడ్బందీగా అమలుచేయడం ఎలా, ఇతర రాష్ట్రాల్లో బీమా పథకం ఎలా అమలు చేస్తున్నారనే అంశాలపై కమీషనరేట్‌లోని వ్యవసాయశాఖ క్రాప్ ఇన్స్యూరెన్స్ విభాగం అధ్యయనం చేసింది. ఈ క్రమంలో రైతులనుంచి సాగు వివరాలపై ధ్రువీకరణ తీసుకోవాలనే సూచనతో పాటు అందుకు రైతులనుంచి బయోమెట్రిక్ తీసుకోవాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఇప్పటికే వ్యవసాయశాఖ క్రాప్ బుకింగ్ పోర్టల్‌ను అమలుచేస్తున్న అంశం పరిశీలనలో ఉంది. మండలాలను క్లస్టర్లుగా విభజించి ఏఈవోలతో క్రాప్ బుకింగ్ చేస్తున్నారు. గ్రౌండ్ స్థాయిలో ఏ పంట వేశారు, ఏ సర్వే నెంబరు, పట్టాదారు పాసుపుస్తకం వివరాలు, రైతుల వివరాలు అందులో నమోదు చేస్తున్నారు. వానాకాలం, లేదా యాసంగి సీజన్ ప్రారంభమైన మొదటి రోజు నుంచి పంటల సాగు ముగిసే చివరిరోజు వరకు క్రాప్ బుకింగ్ చేస్తున్నారు. ప్రతి ఏఈవో తమ వద్ద ఉన్న ట్యాబ్‌లో పంటల సాగు వివరాలు నమోదు చేస్తున్నారు. ఏ పంట ఎన్ని ఎకరాల్లో సాగైంది, ఎంత ఉత్పత్తి వస్తోంది. పంటల కొనుగోళ్ల చేపడితే ఏర్పాట్లు ఏ మేరకు చేయాలనే అంశాలపై అవగాహనకు ఈ క్రాప్ బుకింగ్ యాప్ ఉపయోపడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ యాప్‌ను ఇప్పటివరకు ఏఈవోలే నిర్వహిస్తున్నారు. ఉచిత పంటల బీమా పథకం అమలుచేయడానికి క్రాప్ బుకింగ్ పోర్టల్‌లో నమోదైన విస్తీర్ణాన్నే పరిగణలోకి తీసుకోవాలని వ్యవసాయశాఖ నిర్ణయించినట్లు సమాచారం. అయితే ఏ పంటలు వేశారో నిర్ధారించుకోటానికి మాత్రం రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాలనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గందరగోళానికి తావివ్వకుండా వాస్తవ పంట నష్టాన్ని లెక్కించేందుకు ఇది ఉపకరిస్తుందని అంటున్నారు. ప్రకృతి విపత్తులు ఏర్పడి.. పంట నష్టం జరిగినప్పుడు సమస్యలు ఏర్పడతాయని, క్షేత్రస్థాయిలో ఒక పంట నష్టపోయినప్పుడు పోర్టల్‌లో మరో పంట నమోదై ఉంటే సమస్యలు వస్తాయన్న అభిప్రాయం ఉంది. ఏఈవోలే తమకు తెలియకుండా తమ ఇష్టానుసారం పంటలు నమోదు చేశారని రైతులు నుంచి ఆరోపణలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్య అధిగమించడానికి రైతులనుంచి బయోమెట్రిక్ తీసుకొని, డిక్లరేషన్ తీసుకుంటే ఏ సమస్య ఉండదనే అభిప్రాయం ప్రభుత్వానికి వెళ్లింది. ఏఈవో ఫార్మర్ కాన్సెంట్‌తో క్రాప్

(మిగతా 2వ పేజీలో)



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి

మధిరను నెంబర్‌వన్‌గా నిలపాలి

- అందుకు నీనేం చేయాలో చెప్పండి
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి రూ.128కోట్లు మంజూరు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్ష

2

ఖమ్మం వేదికగా పాటల రికార్డ్

- నమోదు చేసిన పలు సంస్థలు
- ముగిసిన 32గంటల నిర్విరామ గానం



సర్టిఫికెట్లు అందజేస్తున్న పలు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలు

ఖమ్మంసాంస్కృతికం, జూన్ 9: ఖమ్మం వేదికగా పాటల రికార్డు నమోదైంది. భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన 32గంటల నిర్విరామ గీతాలాపన కార్యక్రమాన్ని గుర్తిస్తూ ఆదివారం జీనియస్ బుక్ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ఆఫ్ రికార్డ్స్ సంస్థలు సర్టిఫికెట్లు అందజేశాయి. నగరానికి చెందిన గాయని వంజా మాలతీనాయుడు ఈనెల 8వ తేదీ ఉదయం 10గంటల నుంచి 9వ తేదీ రాత్రి 7గంటల వరకు నిరంతరాయంగా పాటల కచేరీ కొనసాగించారు. 32 మంది ఇతర గాయనీ గాయకుల సహకారంతో మాలతీనాయుడు పలు హిట్ సినిమాల్లోని 400కు పైగా పాటలను పాడటం గమనార్హం.. నిర్ణీత సమయం అనంతరం నిర్వహించిన సభలో జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌ల ప్రతినిధులు బింగి నరేందర్ గౌడ్, డాక్టర్ నాగశ్రీ, యడ్ల శ్రీనివాసరావులు రికార్డు నమోదు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి లావుడ్యా జీవన్‌లాల్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ అధ్యక్షుడు కమర్తపు మురళి, డాక్టర్ నాగబత్తిని రవి, కమర్తపు శ్రీధర్, ఏఎస్. కుమార్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమ్స్

- ఖమ్మం జిల్లాలో 18,403 మంది..
- భద్రాద్రి జిల్లాలో 8,871 మంది హాజరు
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఇరు జిల్లాల కలెక్టర్లు



బయోమెట్రిక్ హాజరును పరిశీలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 9: తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ పరీక్షకు ఖమ్మం జిల్లా కేంద్రంలో మొత్తం 52 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 18,403 అభ్యర్థులకు 13,855మంది పరీక్షకు హాజరయ్యారు. 75.28శాతం హాజరు నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిలాల్లో మొత్తం 21 పరీక్ష కేందాల్లో 8,871మంది అభ్యర్థులకుగాను 6,649 మంది పరీక్షలకు హాజరయ్యారు. 74.95అభ్యర్థులు పరీక్ష రాశారు. పరీక్ష కేంద్రాలను ఇరుజిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, డాక్టర్ ప్రియాంక అలా తనిఖీ చేశారు. ఈ సారి పరీక్ష హాల్లోనే అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకున్నారు. ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష నిర్వహించారు. ఉదయం 10గంటల వరకే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదన్న నిబంధనతో అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఖమ్మం నగరంలో ఎస్సార్‌బీజీఎన్నార్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే అభ్యర్థులు ఒకింత అయోమయానికి గురయ్యారు. పక్కనే పీజీ కళాశాల ఉండడంతో కొందరు అభ్యర్థులు గందరగోళానికి గురయ్యారు. అన్ని పరీక్ష కేంద్రాల్లోనూ నిబంధనలను కచ్చితంగా పాటించారు. షూ వేసుకుని వచ్చిన అభ్యర్థులను పోలీసులు తనిఖీ చేసి అనుమతించారు. కలెక్టరేట్ ట్రెజరీ స్ట్రాంగ్ రూం నుంచే అన్ని పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు. అత్యంత పకడ్బందీగా స్ట్రాంగ్ రూం నుంచి ప్రశ్నాపత్రాలను కేంద్రాలకు పంపించారు. ఖమ్మం నగరంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసీ కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వెస్ట్ హైస్కూల్, శ్రీచైతన్య జూనియర్ కళాశాల కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ వీపీ గౌతమ్ పరిశీలించారు. పరీక్ష అనంతరం ఖమ్మం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ పర్యవేక్షణలో హైదరాబాదు నుంచి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.దుర్గారావు, ప్రవీణ్‌కుమార్, విజయ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, ఎస్బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజ్‌కుమార్ అధికారులకు సంబంధిత పరీక్షా పత్రాలను అందచేశారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో న్యూవిజన్ ప్రభంజనం


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో న్యూవిజన్ చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్

ఖమ్మం ఖానాపురంహవేలి, జూన్ 9: దేశంలోని ఐఐటీల్లో ఇంజనీరింగ్ విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌- 2024 ఫలితాల్లో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల విజయదుంధుబి మోగించిందని కళాశాల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ తెలిపారు. ఈ ఫలితాలలో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో కె వర్షిత్ 664, జి మహాస్వీ 760వ ర్యాంకుతో ఖమ్మం జిల్లా చరిత్రలో అత్యుత్త మ ర్యాంకులు సాధించటమే కాకుండా రాష్ట్రంలో హైదరాబాద్ మినహా ఏ ఇతర జిల్లాలో సాధించని ఘనత కేవలం న్యూవిజన్‌కు మాత్రమే సాధ్యం అయిందన్నారు. కేటగిరిలో బి. ప్రభంజన్ జాదవ్ 12వ ర్యాంకుతో, వివిధ కేటగిరిలో 1000లోపు 24 మంది, 5000 లోపు 68 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారన్నారు. నీట్ ఫలితాలలో ఆలిండియా 780 వ ర్యాంకు సాధించారని చైర్మన్ ప్రసాద్ తెలిపారు. వివిధ కేటగిరిలలో కళాశాలకు చెందిన బి. ప్రభంజన్ జాదవ్ 12, కె. వర్షిత్ 58, ఎం. నితీష్‌కుమార్ 79, డి. మురళీకృష్ణ 97, వి. వర్షిత్‌పవర్ 102, జి. మహాస్వీ 111, జి. శ్రీరాం 210, సీహెచ్. భవన 294, ఎం. జీతహర్షిణి 297, జి. లోకేష్ 341, పి. రేవంత్ 382, వి. దివ్యశ్రీ 386, కె. పుష్పక్ శివసాయి429, ఎం. నమిత 519, బి. హరిచందన 540, జి. జి వాత్సల్యాసాన్ 548, వి మురహరిష్ 646, డి ప్రదీప్ 677, ఎస్ రుషిధర్‌రెడ్డి 726, ఎండి రిదా సమ్రీన్ 749, ఆర్ ప్రణీష్ 756, బి. ప్రీతి 851, బి భానుశంకర్ 889, జె. విగ్నేష్ 947 వంటి ఆలిండియా ర్యాంకులు వివిధ కేటగిరిల నుంచి సాధించినట్లు తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ కళాశాల స్థాపించిన నాటి నుంచి ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మక ఐఐటీల్లో 44, ఎన్ఐటిలో 43, ఐఐఐటి, బిట్‌శాట్‌లో 20, ఎంబీబీఎస్‌లో 41 మంది విద్యార్థులను ప్రతి ఏడాది చేర్చుతూ సరికొత్త ఫలితాలను కైవసం చేసుకుంటూ ఖమ్మం జిల్లాలోనే ఉత్తమ కళాశాలగా నిల్చిన న్యూవిజన్ మరోసారి అదే ప్రభంజనాన్ని కొనసాగిస్తూ ఆలిండియా స్థాయిలో, విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వకారణమని ఆయన తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదం డ్రులను, అధ్యాపకులను ఆయన అభినందించారు. పరిమిత సంఖ్యగల విద్యార్థులతో న్యూ విజన్ కళాశాల విద్యార్థులు వారిదైనా ప్రతిభ చూపి మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అందుకు సహకరించిన తల్లిదండ్రులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్, డైరెక్టర్ సి.హెచ్. గోపిచంద్, అకాడమిక్ డైరెక్టర్ సి.హెచ్. కార్తిక్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, శ్రీనివాసరావు అధ్యాపకబృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

అడ్వాన్స్‌డ్‌లో హార్వెస్ట్‌కు ఉన్నతశ్రేణి ఫలితాలు


విద్యార్థులతో హార్వెస్ట్ కరస్పాండెంట్ రవిమారుత్

ఖమ్మం ఖానాపురంహవేలి జూన్ 9: దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయాల్లో ఇంజనీరింగ్ విద్యనభ్యసించుటకు, కేంద్ర విద్యాశాఖ ఎన్‌టీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఇంజనీరింగ్ ప్రవేశ అర్హత పరీక్షా ఫలితాల్లో ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి ఉన్నత శ్రేణి ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం ఆదివారం తెలిపింది. 2024-25 విద్యాసంవత్సరానికి మే 26న నిర్వహించి జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో వివిద కేటగిరిలలో ఆలిండియా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు. జశ్వంత్ - 94, గోపీచంద్ 161 , కె మనోహర్ చౌహాన్ 337, డి సంతోష్ 433, ఎన్ తపస్వీ 873, బి శరన్‌మేఘ 878, బి హైందవీరాథాడ్ 888, వి విష్ణుతేజ 1134, ఎం ధీరజ్‌కుమార్ 1721, ఓపెన్ కేటగిరి ఎం బైపీసీలో ఎ జిఘ్నేష్ క్రిష్ణప్రసాద్ 2876, జి రాజ్‌వర్ధన్ 4589, ఎన్ అవినాష్ 8180, వి సత్యతధాగత్ 14873, ఆర్ సాయిసంజయ్ 16040, తోపాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఆదివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి విద్యార్థులను అభినందించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో రెజొనెన్స్ ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న రెజొనెన్స్ డైరెక్టర్లు

ఖమ్మం ఖానాపురంహవేలి జూన్ 9: ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ 2024 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి తమ ఆధిక్యాన్ని చాటుకొన్నారని కళాశాల డైరెక్టర్లు ఆర్.వి.నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు తెలిపారు. వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా ర్యాంక్స్ ఎ. దినేష్ 288, ఎ. జీవన్ కుమార్ 364, ఎల్. ప్రవీన్ 729, డి. లోకేష్ 942, కేశవకుమార్ 1186, బి.జగదీష్ 1533,ఎం.సిద్ధార్ధ దొర 1984, ఎం. లోహిత్ 2521, కె. అవినాష్ 3288, జి. రాజశ్రీ7073 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్మెంట్ ఈ విజయానికి కారణమన్నారు. ఇంటర్‌తోపాటే ఐఐటి, నీట్, ఎంసెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు ఉత్తమ శిక్షణనివ్వడం వలన ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. స్కూల్ స్థాయిలో ఐఐటి ఫౌండేషన్ కల్గిన విద్యార్థులతో పాటే, ఇతర విద్యార్థులకు కూడా మంచి ర్యాంకులు సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్, ప్రిన్సిపల్స్ సతీష్ , భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎంతో ముఖాముఖీకి మర్లపాడు విద్యార్థిని జయశ్రీ



మధిరరూరల్, జూన్ 9: పదోతరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో 10జీపీఏ సాధించిన మధిర మండలం మర్లపాడు హైస్కూల్ విద్యార్థిని వడ్డెరపు జయశ్రీకి హైదరాబాద్‌లో జరిగే ముఖ్యమంత్రితో ముఖాముఖీ కార్యక్రమానికి ఆహ్వానం అందినట్లు పాఠశాల హెచ్‌ఎం భీమరాజ్ తెలిపారు. పదోతేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సీఎం రేవంత్‌రెడ్డిచే 10జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థులకు ముఖాముఖీ, ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు హెచ్‌ఎం తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వందేమాతర పౌండేషన్, జిల్లా విద్యాశాఖ నుంచి ఆహ్వానం అందిందన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పలితాల్లో వెలాసిటి విజయకేతనం


వినిత్‌కుమార్

ఖమ్మం ఖానాపురంహవేలి జూన్ 9: జేఈఈ అడ్వాన్స్ పలితాలో నగరంలోని వెలాసిటి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కళాశాల చైర్మన్ శెట్టి లక్ష్మణ్‌రావు, సెక్రటరి, కరస్పాండెంట్ మల్లోలు రవి, అకడామిక్ డీన్ మహ్మద్ యాకూబ్‌లు తెలిపారు. కళాశాలకు చెందిన టి వినిత్‌కుమార్ ఆల్ ఇండియా 956వ ర్యాంక్ సాదించాడని తెలిపారు. అనంతరం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శ్యామ్, వెంకట్, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత


ఆర్థికసాయం అందిస్తున్న పూర్వవిద్యార్థులు

తల్లాడ, జూన్ 9: 1995-95తల్లాడ హైస్కూల్ పూర్వవిద్యార్థులు నారాయణపురం గ్రామానికి చెందిన సహచర విద్యార్థిని కాంపల్లి వెంకటరమణ కుటుంబానికి ఆదివారం రూ.30వేలు ఆర్థికసాయం అందించారు. ఇటీవల వెంకటరమణ భర్త ముత్తయ్య ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో శస్త్రచికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న పూర్వవిద్యార్థులు సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. వెంకటరమణకు రూ.30వేల నగదును అందజే శారు. కార్యక్రమంలో గుడిపల్లి సైదులు, గాదె కృష్ణారావు, షేక్.ఫిరోజ్, మేడి సీతరాములు, వేమిరెడ్డి కృష్ణకుమారి, కొమ్మినేని ఉమ, జొన్నలగడ్డ మమత పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కృష్ణవేణి విజయఢంకా


విద్యార్థులతో కృష్ణవేణి డైరెక్టర్ వైవీ రావు

ఖమ్మం కానాపురంహవేలి జూన్ 9: జేఈఈ - అడ్వాన్స్ పరీక్షా ఫలితాలలో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయఢంకా మోగించారని కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వర్‌రావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్, ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన కళాశాల విద్యార్థులు జేఈఈ - అడ్వాన్స్‌లోను తమ ప్రతిభ కనబర్చారని తెలిపారు. కళాశాలకు చెందిన బి. నితిన్ 714, బి . సాయి కిరణ్ 885, పి. రోహిత్ కుమార్ 961, బి. చరణ్- 1029, ఎం. మోహిత్ నాయక్ - 1279, బి. అఖిల్ 1338, ఎస్. ప్రియదర్శిణి 2574, జి. కార్తిక్ 2630, ఎం. ఆనంద్ కుమార్ - 2782, ఎంశశాంక్ - 3265, ఎం. జీవని - 4851, ఎం. ఉజ్వాలా మానస 6600, పి. నవదీప్ 6607 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యా ర్థులను, కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య , అకాడమిక్ ఇంచార్జ్ వంశీకృష్ణ , నిరంజన్ కుమార్ అభినందించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో శ్రీచైతన్యకు ఉత్తమ ర్యాంకులు


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో శ్రీ చైతన్య యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి జూన్ 9: జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని శ్రీచైతన్య విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారని, కేటగిరిలో డి. శైలజ ఆల్ ఇండియ 2వ ర్యాంక్ సాధించిందని విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. వివిద కేటగిరిలలో కళాశాలకు చెందిన విద్యార్థులు బి. రాంచరణ్ 31, బి. వెంకటమణిరాం 45, వి. సందీప్ 74, బి. అభిలాష్ 101, ఎస్. సాత్విక్ 115, జి శివసాయి 119, పి. సాయి దినేష్‌రెడ్డి 138, బి. రాంచరణ్‌తేజ్ 167, టి. శ్రీనివాస్ 241, వి తుషార్ 249, బి. రాఘవ 267, సీహెచ్. సంజయ్ 310, డి. శ్రీ సాత్విక్ 320, వి. సునిల్‌కుమార్ 366, ఎం. అనిల్ 409, బి. కుశ్వంత్ 417, ఏ. నీరజ్ 448, జి. రిషిరాజ్ 497 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. చైర్మన్, డైరెక్టర్లు మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా అత్యుత్తమ విద్యాప్రణాళికలతో విద్యాబోదన ను అందించటం ద్వారా నేడు ఈ ఫలితాలు వచ్చాయన్నారు. అనంతరం కళాశాలలో జ రిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాదించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బి సాయిగీతిక, చేతన్ మాధూర్, డి వర్మ, బ్రహ్మం, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

భద్రాద్రికి పోటెత్తిన భక్తులు

నిత్యకల్యాణంలో పాల్గొన్న 107 జంటలు ● రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన


నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలు

భద్రాచలం, జూన్ 9: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు గోదావరిలో స్నానంచేసి స్వామివారి దర్శనం కోసం క్యూలో వేచి ఉన్నారు. ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు మధ్యాహ్నం వరకు భక్తులతో కిక్కిరిశాయి. ఇదిలా ఉండగా చిత్రకూట మండపంలో నిర్వహించిన స్వామివారి నిత్య కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 107జంటలు ఇందులో పాల్గొన్నాయి. విశ్వక్సేనపూజ, పుణ్యాహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లెం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కల్యాణ ప్రక్రియ ముగిసింది. కాగా స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా క్యూలైన్లలో బారులు తీరారు. రామాలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామి వారికి ఆదివారాన్ని పురస్కరించుకొని అంతరాలయంలో ఆర్జితసేవలో భాగంగా ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు.

మధిరను నెంబర్‌వన్‌గా నిలపాలి

» అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి

మధిరటౌన్, జూన్ 9: మధిర మునిసిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని, అందుకు ప్రభుత్వపరంగా తాను ఏం చేయాలో వెంటనే సమగ్రమైన ప్రతిపాదనలతో రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఇందుకు సంబంధించిన పనులు వెంటనే మొదలు కావాలన్నారు. మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో భట్టి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మునిసిపాలిటీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.128 కోట్లు మంజూరు చేసినట్లు జీవో కాపీని వారికి చూపుతూ అద్భుతమైన మధిర నిర్మాణం జరగాలని కోరారు. ఇప్పటికే ట్యాంక్‌బం డ్ విస్తరణకు రూ.10కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన కూడా చేసినట్లు తెలిపారు. చెరువులు, సాగర్ కాలవలు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, కమిషనర్ షఫీ ఉల్లా, ఇరిగేషన్ డీఈ నాగబ్రహ్మయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో రాజీపడం

● మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

తిరుమలాయపాలెం, జూన్ 9: అసెంబ్లీ ఎన్నికల్లో తనను పాలేరు ప్రజలు కన్నబిడ్డల్లా అక్కున చేర్చుకొని ఆశీర్వదించి గెలిపించారని, వారి ఆశీస్సులు ఇలానే కొనసాగితే ఈ ప్రాంతాన్ని కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తానని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఆదివారం మంత్రి పర్యటించారు. పిండిప్రోలు, తిరుమలాయపాలెం, రమణతండా తెట్టెలపాడు, కేశ్వాపురం, జల్లేపల్లి, పాతర్లపాడు, హైదరసాయిపేట, చంద్రుతండా, ఇస్లావత్‌తండా, మహ్మాదాపురం, దమ్మాయిగూడెం తదితర గ్రామాల్లో పర్యటించిన మంత్రి ఆయా కార్యక్రమాల్లో మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ రాజ్యం ద్వారా ఇళ్లు, రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. సంక్షేమ పథకాల అమల్లో రాజీపడబోమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమ పద్ధతిలో పొందిన పింఛన్లు గుర్తించి రద్దుచేస్తామన్నారు. తిరుమలాయపాలెం లో ప్రభుత్వ భూములను వెలికితీయాలని, బస్టాండ్ వద్ద సెంట్రల్ లైటింగ్‌తో పాటు కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని, పబ్లిక టాయిలెట్లు నిర్మించాలని పేదలదరికి ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబి స్వర్ణకుమారి, ఆర్డీవో గణేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, ఎంపీపీ బోడ మంగిలాల్, జడ్పీటీసీ బెల్లం శ్రీను, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో శేషాద్రి, ఏడీ నాగేశ్వరరావు, నాయకులు ఉన్నం రమేష్, ఉన్నం రాజశేఖర్, మందడి ఇజ్రాయేల్, బోడపట్ల నరసయ్య, ఓర వెంకటేశ్వర్లు, రామసహాయం వెంకటరెడ్డి, జోగుపర్తి పూర్ణయ్య, కార్పొరేట్ దొడ్డా నగేష్, తాతా భిక్షమయ్య, పోట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీమా ధీమా దక్కేనా ?

(3వ పేజీ తరువాయి)

బుకింగ్ వివరాలు పోర్టర్‌లో నమోదుచేస్తే బాగుందనే అభిప్రాయాన్ని వ్యవసాయాధికారులు వ్యక్తం చేశారు. పంట చేనువద్దకు వెళ్లి అక్షాంశాలు, రేఖాంశాలను పరిగణలోకి తీసుకొని క్రాప్‌బుక్ చేస్తున్నారు. ఈ అంశంపైనా ఉన్నతస్థాయిలో చర్చనడుస్తోంది. ఏఈవోల నమోదుపై కూడా ఎంక్వయిరీ వ్యవస్థ ఉంటే లోపాలు జరగకుండా ఉంటుందనే అభిప్రాయం కొందరు వెలిబుచ్చి గతంలో వీఆర్‌వోల వద్ద పంట వివరాలు ఉండేవి వాటితో పోల్చి చూసుకొనే వారు. ఇపుడు అలా రెవెన్యూ వద్ద వివరాలు లేనందున పరిశీలనకు మరో వ్యవస్థ ఉండాలనే అభిప్రాయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దశలోనే వానాకాలం ప్రారంభమైంది. ఇంకా పంటల బీమాకు సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించాల్సిఉంది. ఇన్సూరెన్స్ కంపెనీలతో సంప్రదించాల్సివుంది. ప్రీమియం ప్రభుత్వపరంగా చెల్లించేందుకు బడ్జెట్ అంచనాలు రూపొందించాలి. ఈలోపు ఎన్నికల కోడ్ వచ్చిపడింది. దీంతో విధి విధానాలు రూపకల్పన దశలోనే ఆగిపోయినందున పథకం అమలుకు కొంత ఆలస్యం జరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఎన్నికల కోడ్ వల్ల జాప్యం జరిగింది

● కొంగర వెంకటేశ్వరరావు, మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు

ఉచిత పంటల బీమా పథకం అమలుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. జిల్లా స్థాయిలో సమావేశం జరిపి క్షేత్రస్థాయి అభిప్రాయాలు పంపించారు. ఎన్నికల కోడ్ రావడం వల్ల పథకం అమలులో ఆలస్యమైంది. ప్రస్తుతం కోడ్ ఎత్తివేయడంతో ఇక పథకం అమలుకు విధి విధానాలు ఖరారు చేసే అవకాశం ఉంది.

క్రికెట్ ఆడుతూ యువకుడి మృతి


కిరణ్

ఇల్లెందుటౌన్, జూన్ 9: క్రికెట్ ఆడుతూ తీవ్ర అస్వస్థతకు గురై యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం ఇల్లెందులో చోటుచేసుకుంది. పట్టణంలోని నెంబర్-2 బస్తీకి చెందిన బి.రవి కిరణ్ (24) అనే యువకుడు ఆదివారం స్థానిక ఫారెస్టు గ్రౌండ్‌లో స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుతున్నాడు. బౌలింగ్ చేస్తున్న సమయంలో తీవ్ర ఆస్వస్థతకు గురై కింద పడిపోయాడు. స్నేహితులు వెంటనే ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. క్రికెట్ క్రీడాకారుడి మృతి పట్ల ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సంతాపం ప్రకటించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

క్రైం సమాచారం

ఆటో పల్టీ.. మహిళ మృతి

చింతకాని, జూన్ 9: ప్రమాదవశాత్తూ ఆటో పల్టీ కొట్టడంతో మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతకాని మండల కేంద్రానికి చెందిన మొగిలి లక్ష్మి (45) వ్యక్తిగత పనుల నిమిత్తం తన సోదరుని ఆటోలో ఖమ్మం వెళ్తుండగా లచ్చగూడెం గ్రామ సమీపంలోని ఖమ్మం-చింతకాని రోడ్డు మలుపు వద్ద ఆటో పల్టీ కొట్టింది. ఆటోలో కూర్చున్న ఆమె రోడ్డుపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి ..

అశ్వాపురం, జూన్ 9: రైలు ఢీకొన్న ఓవ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన గొందిగూడెం గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గొందిగూడెం గ్రామానికి చెందిన సున్నం సీతారాములు(50) మేకలు కాస్తూ శనివారం రైలు పట్టాలు దాటుతుండగా మణుగూరు నుంచి కొత్తగూడెం వెళ్లే గూడ్స్ రైలు ప్రమాదవశాత్తూ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమేరకు కొత్తగూడెం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో లారీ దగ్ధం


దగ్ధమైన లారీ

అశ్వాపురం, జూన్ 9: ప్రమాదవశాత్తూ షార్ట్‌సర్క్యూట్‌తో లారీ దగ్ధమైన సంఘటన ఆదివారం కుర్వాపల్లి కొత్తూరులో చోటు చేసుకుంది. మండల పరిధిలోని తుమ్మలచెరువు నుంచి టిప్పర్ లారీ ద్వారా ఇటుక బట్టీలకు మట్టి తరలిస్తున్నారు. ఈనేపథ్యంలో ఆ లారీలో షార్ట్‌సర్క్యూట్ జరిగి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ లారీ నుంచి దిగిపోవడంతో ప్రమాదం తప్పింది. లారీ క్యాబిన్‌లో బ్యాటరీ వైర్ల మూలంగా మంటలు చెలరేగినట్లు సమాచారం. మణుగూరు ఫైరింజన్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. మంటల్లో లారీ పూర్తిగా దగ్ధమయ్యింది.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

బోనకల్, జూన్9: నిశ్చితార్థం కోసం వరుడుతో పాటు కుటుంబ సభ్యులంతా వధువు ఇంటికి కారులో వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గా యాలైన సంఘటన మండలంలోని సీతానగరం గ్రామం వద్ద ఆదివారం చోటు చేసుకుంది. ఏపీలోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం దాచేపల్లి గ్రా మానికి చెందిన కంద్రాతి శశికుమార్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన భాగ్యనందినితో పెళ్లిసంబంధం కుదుర్చుకున్నారు. ఆదివారం వధువు ఇంటిలో జరిగే నిశ్చితార్థానికి దాచేపల్లి నుంచి పాల్వంచకు కంద్రాతి శశికుమార్, పద్మావతి, భాగ్యలక్ష్మి, ఓరుగంటి అంజలి, ఓరుగంటి శంకర్‌లతో కలిసి కారులో బయలుదేరారు. బోనకల్ మండలం సీతానగరం గ్రామం వద్ద ముందున్న బైక్‌ను ఢీకొట్టి వేగంతో రోడ్డు పక్కన చెట్టుకు కారు బలంగా ఢీకొట్టింది. ఈఘటనలో వరుడు శశికుమార్‌తో పాటు మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈసంఘటనపై బోనకల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ పట్టివేత


పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీ

తల్లాడ, జూన్ 9: ఖమ్మం నుంచి కాకినాడకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని ఆదివారం తెల్లవారుజామున తల్లాడలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు, తల్లాడ ఎస్‌ఐ బి.కొండల్‌రావు సంయుక్తంగా దాడిచేసి స్థానిక రింగ్‌రోడ్డు సెంటర్లో పట్టుకున్నారు. లారీలోని 250క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, లారీని స్వాధీనం చేసుకొని పౌరసరఫరాలశాఖ అధికారులకు అప్పగించారు. జగ్గయ్యపేటకు చెందిన లారీ డ్రైవర్ బి.రామును అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

12న వైరాకు కోదండరాం రాక

వైరా, జూన్ 9: వైరాలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను ఈనెల 12వతేదీన నిర్వహిస్తున్నామని తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ షేక్.పాషా తెలిపారు. ఆదివారం వైరాలో జరిగిన ఉద్యమకారుల సమ్మేళన సభ సన్నాహక సమావేశంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సమ్మేళనంలో ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా పాల్గొంటారని వెల్లడించారు. 12న జరిగే సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు కె.అర్జున్‌రావు, సంగమేశ్వరప్రసాద్, యలదండి బాబు, పూర్ణకంటి రామారావు, పాశం అప్పారావు, ఓర్సు శ్రీనివాసరావు, గడ్డం లక్ష్మణ్, తడికమళ్ల సీతరాములు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

● తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కృష్ణారావు

ఖమ్మంచర్చికాంపౌండ్, జూన్9: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు కోరారు. తొలుత ఆదివారం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలైన 250 గజాల ఇంటిస్థలం ఇవ్వాలన్నారు., నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులందరికి గుర్తింపు కార్డులు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. పెన్షన్, ఉచిత ఆరోగ్య కార్డు, బస్‌పాసులు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో బచ్చల పద్మాచారి, పెళ్లూరి విజయ్‌కుమార్, నెలవెల్లి వెంకటేశ్వరరావు, భూక్యా రాంబాబు నాయక్, అర్వపల్లి విద్యాసాగర్, బొబ్బిలి భరత్‌చంద్ర, గుంతేటి వీరభద్రం, అనంతలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

530 మంది ఉపాధ్యాయుల

ధ్రువపత్రాల పరిశీలన పూర్తి

ఖమ్మం, ఖానాపురంహవేలి జూన్ 9: ఉపాధ్యాయుల బదిలీల, పదోన్నతులకు సంబంధించి ఆదివారం నగరంలోని మూడు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు ప్రత్యేకంగా ఒక్కో పాఠశాలలో ఐదు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచే ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కాగా సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో పాఠశాలలో ఒక్కో సబ్జెక్టుకు సంబంధించి ఉపాధ్యాయుల హాజరయ్యారు. వసతులు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తెలుగు సబ్జెక్టుకు సంబంధించి ప్రభుత్వ పాఠశాల రోటరీనగర్‌లో, హిందీ సబ్జెక్టుకు ప్రభుత్వ పాఠశాల ఇందిరానగర్ లో, ఫిజికల్ ఎడ్యుకేషన్ సబ్జెక్టుకు నయబజార్ పాఠశాలలో ధ్రువపత్రాల పరిశీలనా కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. తెలుగు- 219, హిందీ-206, పీఈటీ-105 మొత్తం 530 మంది ఉపాధ్యాయులు ధ్రువపత్రాల పరిశీలనలో పాల్గొన్నారు. కాగా కొందరు ఉపాధ్యాయులకు గెజిటెడ్ ఉపాధ్యాయుల సంతకాలు అవసరం కాగా, గెజిటెడ్ ఉపాధ్యాయులు అందుబాటులో లేక కొంత ఆలస్యం అయినట్లు తెలిసింది. జిల్లాలో 74 పోస్టులు అప్‌గ్రేడ్ కాకుండా మిగిలిపోయినట్లు తెలుస్తోంది. దీంతో కొంత మంది జూనియర్లకు పదోన్నతులు దూరం కానున్నాయి. జిల్లాలో సీనియర్ ఉపాధ్యాయుల్లో 1,016 మందికి పదోన్నతులు లభించనున్నాయి. ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఉర్దూకు సంబంధించి 18 రకాల క్యాడర్ పదోన్నతులు కల్పిస్తున్నారు. 490 మందికి పదోన్నతులు లభించనున్నాయి. ఇవి కాక భాషా పండితుల్లో తెలుగు 217, హిందీ 201, ఉర్దూ ఒకరికీ, పీఈటీలు, పీడీలు 107 మందికి పదోన్నతులు దక్కనున్నాయి. ప్రాథమిక పాఠశాలల ఖాళీలు కొత్త డీఎస్సీ, లేదా విద్యా వాలంటీర్ల ద్వారా భర్తీ చేయనున్నారు.


ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైన ఉపాధ్యాయులు

నెత్తురోడిన రహదారులు

- వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ప్రమాదాలు
- ఏడుగురి మృతి, మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

పెబ్బేరు/ సదాశివపేట/ కృష్ణకాలనీ, జూన్ 9: రాష్ట్రంలో ఆదివారం రహదారులు నెత్తురోడాయి. వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గుజరాత్‌కు చెందిన జైన సాధువులు విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, ప్రియాంకర్ రాజ్, భగవాన్‌భాయ్, హేమల్ ప్రవీణ్‌షా, పునీత్ మహరాజ్ మత ప్రచారం నిమిత్తం కాలినడకన బయలుదేరి శనివారం రాత్రి వనపర్తి జిల్లా రంగాపురం గ్రామంలో బసచేశారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున బయలుదేరిన వారిని రంగాపురం శివారులో హైదరాబాద్ వైపు నుంచి కర్నూల్ వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ప్రమాదంలో భగవాన్‌భాయ్(36), హేమల్ ప్రవీణ్‌షా (32) అక్కడికక్కడే మృతి చెందగా, విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, పునీత్ మహారాజ్, ప్రియాంకర్ రాజ్ తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పునీత్ మహరాజ్(50) మృతి చెందారు. మిగిలిన ఇద్దరినీ మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉన్నాల్ గ్రామానికి చెందిన దంపతులు హజీ షాబాజ్ కుటుంబంతో కారులో ఆదివారం హైదరాబాద్ నుంచి బీజాపూర్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామ సమీపంలో మహారాష్ట్రకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ అతివేగంగా వారి కారును ఢీకొట్టింది. అదే సమయంలో జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తమిళనాడుకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ కూడా బలంగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు లారీల మధ్యన కారు ఇరుక్కుని నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో షాబాజ్ భార్య సమ్రీన్ బేగం(35), మహారాష్ట్రలోని ముంబైకి చెందిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ మృత్యుంజయ్ దూబే(45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన హజీ షాబాజ్, అతడి కుమారులు జునైద్, అబ్దుల్లాతో పాటు, మరో లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఘటనలో భూపాలపల్లి జిల్లాలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. భూపాలపల్లి జిల్లా కమలాపూర్‌కు చెందిన రేగళ్ల నరేశ్(38), రేగళ్ల ప్రమోద్ (24), రేగళ్ల సిద్దు పని నిమిత్తం ఒకే బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో మేడారం నుంచి భూపాలపల్లికి వెళ్తున్న కారు అదుపుతప్పి కమలాపూర్ వద్ద వీరి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో ప్రమోద్ మృతి చెందగా.. సిద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



సంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

విజయవాడ-హైదరాబాద్ హైవేపై దోపిడీ

- కారులో నిద్రిస్తున్న వారిపై దుండగుల దాడి
- ఆపై రూ.3 లక్షల విలువైన ఆభరణాల చోరీ
- నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘటన

చిట్యాల రూరల్, జూన్ 9: నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున దారిదోపిడీ జరిగింది. సుదీర్ఘ ప్రయాణంతో అలసిపోయిన దంపతులు హైవే పక్కన బస్‌బే మార్గంలో కారులో విశ్రాంతి తీసుకుంటుండగా దొంగలు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన పంచాక్షరి-అఖిల దంపతులు. వీరికి ఏడాదిన్నర కుమారుడు దేవాంశ్ ఉన్నాడు. పంచాక్షరికి సోదరి శ్రుతి ఉంది. పంచాక్షరి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థలో, శ్రుతి మరో సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం తోట్లపాలెం నుంచి పంచాక్షరి-అఖిల దంపతులు, వారి కుమారుడు దేవాంశ్, శ్రుతి కలిసి కారులో శనివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ హైవేలోని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి వచ్చేసరికి కారు నడుపుతున్న పంచాక్షరి అలసిపోయాడు. నిద్ర వస్తుండటంతో ఆదివారం వేకువజామున 2.30 గంటలకు కారును సర్వీస్ రోడ్డులోని బస్‌బేలో ఓ ట్రాలీ వెనుక వాహనాన్ని నిలిపాడు. కార్ డోర్‌లాక్ వేసి లోపల నిద్రించారు. సుమారు 3.45 గంటల ప్రాంతంలో ఇద్దరు దొంగలు ముఖం కనబడకుండా వస్త్రాలు కట్టుకుని పెద్దబండరాయితో కారు ముందుభాగంలోని కుడి, ఎడమవైపు అద్దాలను ధ్వంసం చేశారు. ముందుసీట్లలో నిద్రిస్తున్న పంచాక్షరిని, శ్రుతిని కారులోంచి బయటకు లాగి రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. పంచాక్షరి వేలికి ఉన్న 10 గ్రాముల బంగారు ఉంగరం, శ్రుతి మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసు, అఖిల మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని సమీపంలోని తోటలోకి పారిపోయారు. దుండగుల దాడిలో గాయపడిన పంచాక్షరి, శ్రుతిలను గమనించిన ఓ వ్యాన్ డ్రైవర్ తన వాహనాన్ని ఆపి.. వారిని చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లాడు. కాగా, దోపిడీ జరిగిన ప్రాంతాన్ని నల్లగొండ ఎస్పీ చందనాదీప్తి ఆదివారం పరిశీలించారు.

అమరావతిలో మొదలైన పనులు

200 పొక్లెయిన్లతో జంగిల్ క్లియరెన్స్.. పిచ్చి మొక్కలు తొలగింపు

- రహదారుల బాగు పనులు షురూ
- ఆగిపోయిన నిర్మాణాలు ప్రారంభం
- రాజధానిలో సీఎస్ సుడిగాలి పర్యటన

తుళ్లూరు, జూన్ 9: గత ఐదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మళ్లీ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అమరావతిలో నిలిచిపోయిన వివిధ భవన నిర్మాణ పనులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి గతంలో భూమి పూజ జరిగిన ఉద్ధండరాయునిపాలెంలోని సీఆర్‌డీఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. రాయపూడి రెవెన్యూలో నిర్మాణం పూర్తికావచ్చిన సీఆర్డీఏ రీజినల్ కార్యాలయాన్ని, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎమ్మెల్యేల క్వార్టర్లు, ఏపీ ఎన్జీవో నివాస భవనాల సముదాయాలను.. హైకోర్టు తదితర ప్రాంతాలను సీఎస్ పరిశీలించారు. శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల ఫౌండేషన్ వరకు వచ్చి ఆగిపోయిన ప్రాంతాల్లో పర్యటించారు. రాజధాని ప్రాంతం చిట్టడవిలా మారి ఉండడంతో తొలుత పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ పనులకు ఆదేశించారు. 200 పొక్లెయిన్లు చిట్టడవిగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యాయి. పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. రోడ్లు బాగు చేయడంతోపాటు గతంలో జరిగిన నిర్మాణాల వద్ద మళ్లీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా, జంగిల్ క్లియరెన్స్ పనులు వెంటనే పూర్తిచేయాలని సీఎస్ నీరబ్ కుమార్ సూచించారు. రాజధానిలో అన్నిచోట్లా వీధి లైట్లు వెలగాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో సీఎస్ అమరావతి పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎస్‌తో పాటు సీఆర్డీఏ కమిషనర్ వివేక్, అదనపు కమిషనర్, సీఆర్డీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విలేకరులతో మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన పనులు చేయడానికి 25 ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. రాజధాని రైతుల వార్షిక కౌలును త్వరలోనే అందజేస్తామని చెప్పారు. రాజధానిలో చంద్రబాబు అప్పగించిన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తామని ప్రకటించారు. రేయింబవళ్లు జేసీబీ యంత్రాలు జంగిల్ క్లియరెన్స్ పనులలో నిమగ్నమయ్యాయని, ఇప్పటికే 80 యంత్రాలు పనులు చేస్తున్నాయని తెలిపారు. నిర్మాణంలో వినియోగించి తుప్పుపట్టిన ఇనుము విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ పేర్కొన్నారు.



రాజధాని అమరావతిలో పర్యటించిన ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

చకచకా పనులు

- చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లు పరిశీలించిన సీఎస్, డీజీపీ

గన్నవరం, జూన్ 9: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం 17 ఎకరాల విస్తీర్ణంలో సీనియర్ అధికారులు, టీడీపీ నేతల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు ఆదివారం పరిశీలించారు. 60 మంది కూర్చునే విధంగా 80 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడవు, 8 అడుగల ఎత్తులో స్టేజీని నిర్మిస్తున్నారు. వీవీఐపీలు, వీఐపీలు, ప్రజల కోసం 800 అడుగుల పొడవు, 420 అడుగుల వెడల్పు ఉన్న జర్మన్ హ్యాంగర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని మోదీతోపాటు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు వస్తుండటంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలింత మృతి!

- వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని ఆందోళన
- రూ.8 లక్షల పరిహారంతో రాజీ!

గద్వాల క్రైం, జూన్ 9: కాన్పు కోసం వచ్చిన ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో ఆస్పత్రిలో చనిపోయింది. అయితే, డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన శివలీల(19)కు గత ఏడాది అదే మండలంలోని కుర్వపల్లికి చెందిన రాజుతో వివాహమైంది. నిండు చూలాలు అయిన శివలీలను ఈనెల 5న కాన్పు కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గర్భంలోని బిడ్డ హృదయస్పందన సక్రమంగా లేదని, వెంటనే సిజేరియన్ చేయాలని వైద్యులు సూచించారు. మరుసటి రోజు సిజేరియన్ చేయగా శివలీలకు మగ శిశువు జన్మించాడు. అయితే ప్రసవం అయిన వెంటనే బాలింత కోమాలోకి వెళ్లింది. దాంతో ఆమెను ఆస్పత్రి సిబ్బంది కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శనివారం అర్ధరాత్రి బాలింత మృతి చెందిందని కర్నూల్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అయితే శివలీల అంతకుముందే చనిపోయిందని, అయినా వైద్యులు దాచిపెట్టారని ఆమె బంధువులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే శివలీల చనిపోయిందని గద్వాలలోని ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అయితే కుర్వపల్లికి చెందిన ఓ నాయకుడు బాధిత కుటుంబానికి రూ.8లక్షల పరిహారం ఇచ్చేలా మాట్లాడి పంచాయితీ తెంచినట్లు తెలిసింది.

జూరాలకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అమరచింత, జూన్ 9: జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఆదివారం జూరాల ప్రాజెక్టుకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. జూరాల ప్రాజెక్టులో గత వారం 3.744 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రస్తుతం నీటి నిల్వ 4.618 టీఎంసీలకు చేరింది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో రెండు రోజులుగా జూరాలకు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉంటోంది. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి సత్యసాయి పంప్ హౌస్‌ల ద్వారా సాగునీటి సరఫరా, ఇతర అవసరాలకు 149 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

ప్రజావాణి పునఃప్రారంభం

- నేడు ఫిర్యాదులు స్వీకరించనున్న కలెక్టర్ గౌతమ్

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 9: ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టర్ నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం నేడు పునః ప్రారంభం కానుంది. సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో గత మార్చి 16 నుంచి ఇప్పటి వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశారు. 8వ తారీకు రాత్రి వరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈ నేపథ్యంలో నిలిచిపోయిన ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించనున్నారు. సోమవారం కలెక్టర్ వీపీ గౌతమ్ ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. తమ సమస్యలను సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌లో ప్రజలు దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టరేట్ అధికారులు తెలిపారు.

రేపు బెస్ట్ అవైలబుల్‌కు విద్యార్థుల ఎంపిక ప్రక్రియ

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 9: సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే బెస్ట్ అవైలబుల్ పథకంలో విద్యార్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించామని డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని నూతన మునిసిపల్ కార్యాలయంలో ఉన్న డీపీఆర్సీ భవనంలో విద్యార్థుల ఎంపికకు లాటరీ విధానంలో ఉంటుందన్నారు. 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్, 5వ తరగతి రెసిడెన్షియల్‌లో ప్రవేశాలకు ఇప్పటికే దరఖాస్తులు చేసిన విద్యార్థులతో వారి తల్లిదండ్రులు హాజరు కావాలని సూచించారు. 1వ తరగతి ప్రవేశాలకు ఉదయం 11గంటలకు, 5వ తరగతి ప్రవేశాలకు మధ్యాహ్నం 2గంటలకు లాటరీ ఎంపిక జరుగుతుందన్నారు.

ప్రశాంతంగా జేసీజే మోడల్ టెస్ట్

ఖమ్మం లీగల్ జూన్ 9: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ ఇండియా లాయర్ యూనియన్(ఐలు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం ఐలు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి అభ్యర్థులకు మోడల్ టెస్ట్‌ను ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించటం జరిగింది. ఈ మోడల్ టెస్ట్‌కు ఐలు కేంద్ర కమిటీ మెంబర్ ఏడు నూతల శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, మీసాల వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుడు నల్లమల నవీన్‌చైతన్య, కార్యదర్శి చింతనిప్పు వెంకట్, జక్కంపూడి నాగేశ్వరరావు, తన్నీరు పాపయ్య, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జేసీజే మోడల్ టెస్ట్‌లో పాల్గొన్న అభ్యర్థులు

సారీ తమ్ముడు చచ్చిపోతున్నా..

- భార్య వివాహేతర సంబంధం
- మనోవేదనతో భర్త ఆత్మహత్య
- చనిపోయే ముందు సెల్ఫీ వీడియో

హుజూర్‌నగర్, జూన్ 9: "అరె తమ్ముడు, నా పిల్లలను మంచిగా చూసుకోరా. చెల్లి స్వప్న.. నేను చచ్చిపోతున్నా! మన కుటుంబాల్లో ఇలాంటి వాళ్లు ఉండొద్దు. ఎంతకైనా పోరాడు, వదలొద్దు". అంటూ భార్య వ్యవహారంతో విసుగుచెందిన ఓ భర్త ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియోలో వెళ్లగక్కిన ఆవేదన ఇది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, వద్దని వారించినా వినకపోవడంతో విసుగెత్తిన భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. హుజూర్‌నగర్‌కు చెందిన చిట్టిప్రోలు రంజిత్(35) వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళను 14 ఏళ్ల కిందట ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానికంగా సీతారాంనగర్ కాలనీలో రంజిత్ కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. తన భార్య ఒక హోటల్ యజమాని కుమారుడితో వివాహేతర సంబంధం నెరుపుతున్నట్లు రంజిత్‌కు తెలిసింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ ఘర్షణ జరిగేది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం రంజిత్ భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన రంజిత్ తన పిల్లలను తీస్కోని మఠంపల్లిలోని చెల్లెలి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం హుజూర్‌నగర్‌కు తిరిగొచ్చిన రంజిత్ ఇంట్లో ఉరివేసుకున్నాడు. అంతకు ముందే సెల్ఫీ వీడియోలో తన చావబోతున్నానని, అందుకు భార్య తీరు కారణమని, తన పిల్లలను బాగా చూసుకోవాలని తమ్ముడు, చెల్లెల్ని వేడుకున్నాడు. శనివారం సాయంత్రం రంజిత్ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో పక్కింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రంజిత్ తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. కాగా రంజిత్ పెట్టుకున్న సెల్ఫీ వీడియో వాట్సాప్ స్టేటస్‌ను అతని మిత్రుడు ఆలస్యంగా గమనించడంతో ఈ వీడియో వ్యవహారం బయటకు వచ్చింది. కాగా, రంజిత్ మృతికి కారణమైన భార్య, హోటల్ యజమాని కుమారుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు సమాచారం. హోటల్ యజమాని కుమారుడు, రంజిత్ భార్యను కేసు నుంచి తప్పించేందుకు కొంతమంది కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.



రంజిత్(ఫైల్)

టెస్కాబ్‌లో అవిశ్వాసంపై నేటి సమావేశం రద్దు!

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్)లో సోమవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మానంపై సమావేశం రద్దు అయ్యింది. ఇప్పటి వరకు టెస్కాబ్ చైర్మన్‌గా కొనసాగిన కొండూరు రవీందర్‌రావు, వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలపై పాలకవర్గ సభ్యులు ఇటీవల అవిశ్వాస తీర్మానం పెడుతూ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. అయితే అవిశ్వాసాన్ని ఎదుర్కోవటం ఇష్టం లేని రవీందర్‌రావు, మహేందర్‌రెడ్డి ఇటీవల తమ చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులకు రాజీనామా చేశారు. దీంతో అవిశ్వాసంపై సమావేశంతో అవసరం లేకుండాపోయింది. అయితే పాలకవర్గాన్ని ఎన్నుకోవటానికి నేడో, రేపో సమావేశం కానున్నారు. మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని టెస్కాబ్ చైర్మన్‌గా చేయటానికి ముఖ్యమంత్రి, మంత్రివర్గం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే ఎన్నిక నిర్వహించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో టెస్కాబ్ పాలకవర్గ ఎన్నికలు లాంఛనంగా జరగనున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- పొలంలో కరెంటు షాక్‌తో అన్నదాత మృతి

పాపన్నపేట/నార్కట్‌పల్లి, జూన్ 9: ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందు తాగిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో టప్ప మల్లేశం(38) అనే రైతు కౌలుకు వ్యవసాయం చేస్తున్నాడు. వడగళ్ల వానతో పంట దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రుణభారం పెరిగిపోవడంతో గత నెల 30న కౌలు తీసుకున్న పొలం వద్ద పురుగు మందు తాగాడు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇక, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బెండల్‌పహాడ్‌కు చెందిన యానాల కృష్ణారెడ్డి (58) అనే రైతు విద్యుదాఘాతంతో పొలంలోనే ప్రాణాలు వదిలాడు. కౌలుకు తీసుకున్న పొలంలో ఉన్న బోరు మోటారుకు మరమ్మతులు చేయించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు.

సైబర్ బాధితులకు రూ.7.9 కోట్లు రికవరీ చేశాం

- టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్ము రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీజీఎస్ఎస్‌ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా అన్ని జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల అధికారుల సమన్వయంతో ఈనెల 8న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ విజయవంతమైందని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. టీజీసీఎస్‌బీలో 4,144 కేసులు నమోదు కాగా, జాతీయ లోక్ అదాలత్‌లో 2,973 కేసుల్లో బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్మును తిరిగి ఇప్పించగలిగామని వివరించారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లోనూ 803 కేసులను పరిష్కరించి సైబర్ నేరగాళ్లు కొట్టేసిన రూ.3,66,83,748ను బాధితులకు ఇప్పించినట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఆకట్టుకున్న వంటల పోటీలు

- జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన 300 మంది మహిళలు

ఖమ్మంసాంస్కృతికం, జూన్ 9: ఖమ్మం బైపాస్ రోడ్‌లోని ఒక హోటల్‌లో ఆదివారం ఫుడ్ ఫెస్టివల్ పేరుతో ప్రముఖ ఆంగ్ల దినపత్రిక నిర్వహించిన వంటల పోటీకి అనూహ్య స్పందన లభించింది.. ఖమ్మం నగరంతోపాటు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు వంటలపై తమకు గల మక్కువను చాటారు..'అవర్ స్టేట్, అవర్ టేస్ట్' అనే క్యాప్షన్‌తో తెలంగాణ ప్రాంత సంప్రదాయ, ఆధునిక రుచుల మాధుర్యం మరింత వెలికి తీసే విధంగా పోటీకి పిలుపునివ్వడంతో ఔత్సాహికులు తెలంగాణ వంటకాలను తమ ఇళ్లవద్దనే తయారు చేసుకొని వచ్చారు. సుమారు మూడు వందల మంది వరకు మహిళలు హాజరవటం గమనార్హం.. పలువురు పురుషులు సైతం వంటకాలను వండుకొని వచ్చి పోటీల్లో మేము సైతం అని చాటారు. పోటీ దారులు వండిన వంటకాలను ప్రముఖ చానెళ్లల్లో వంటల కార్యక్రమం రూపొందించే చెఫ్‌లు రాజు, చిన్నం రాజులు పరీక్షించి విజేతలను ఎంపిక చేశారు. వంటల పోటీలతోపాటు మహిళలకు ఆటవిడుపుగా ఆటలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన మాస్టర్ చెఫ్ సెల్ఫీపాయింట్ వద్ద మహిళలు ఫొటో లు తీసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పార్టిసిపెంట్ సర్టిఫికెట్లు, గిఫ్ట్ హ్యాంపర్లు అందజేశారు. పలువురిని జూలై 13నహైదరాబాద్‌లోని నిర్వహించే గ్రాండ్ ఫినాలేకు ఎంపిక చేశారు. గ్రాండ్ ఫినాలే విజేతలకు మొదటి బహుమతి రూ.75వేలు, ద్వితీయ బహుతి రూ.50వేలు, తృతీయ బహుమతి రూ. 25వేలు బహుకరించనున్నారు. ఈ కార్యక్రమా న్ని ఈశ్వర ప్రగడ హరిబాబు, రంగనాథ్ తదితరులు ప్రారంభించారు.



పోటీల్లో పాల్గొన్న మహిళలు

'హాక్ ఐ' హ్యాకర్ అరెస్టు

- ఢిల్లీలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్ఎంఎస్ పోర్టల్ యాప్‌లను హ్యాక్ చేసి డేటా చోరీ చేసిన హ్యాకర్‌ను అరెస్టు చేసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఈ నెల 8న ఢిల్లీలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హ్యాకర్ చోరీ వివరాలను databreachforum.st లో పోస్ట్ చేసి, ఆ డేటాను 150 డాలర్ల (రూ.12,529)కు అమ్మకానికి పెట్టాడని తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు కూడా అందులో ఉంచినట్లు డీజీపీ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అధునాతన సాంకేతికతతో ఢిల్లీలో 20ఏళ్ల జతిన్ కుమార్(యూపీకి చెందిన)ను నిందితుడిగా గుర్తించారన్నారు. అతడిని ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు వివరించారు. కాగా, హాక్‌ఐ యాప్ డేటాలో మొబైల్ నంబర్, చిరునామా, ఈమెయిల్ ఐడీ వంటి సమాచారమే ఉంటుందని.. డీజీపీ తెలిపారు. వినియోగదారుల వ్యక్తిగత సమాచారం లీక్ కాలేదన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూలీల బాట

- డీఆర్డీఏ కార్యాలయం నుంచి మండలాలకు తరలింపు

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 9: ఉపాధి హామి పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఇక మీదట ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లు అందుబాటులోకి రానున్నాయి. శుక్రవా రం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'లక్షణంగా వృథా కథనంపై కలెక్టర్ వీపీ గౌతమ్ స్పందించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి తెప్పించిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూలీలకు ఎందుకు పంపిణీ చేయడం లేదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులను వివరణ కోరారు. దీంతో శనివారం ఖమ్మం జిల్లా లోని ఏపీవోలకు డీఆర్డీఏ అధికారులు ఫోన్‌లు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏ మండలానికి ఎన్ని కావాలో వివరాలను సేకరించారు. ఏపీవోలు కోరిన మేరకు ఒక్కో మండలంలో పనిచేస్తున్న కూలీల సంఖ్య మేరకు 3వేల నుంచి 4వేల ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఖమ్మం డీఆర్డీఏ కార్యాలయం నుంచి మండలాలకు తరలిస్తున్న ఓఆర్ఎస్ బాక్స్‌లు

వానాకాలం మొదలైనా పెట్టుబడి సాయమేదీ?

- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు
- విత్తనాల కొరత రాకుండా చూడటంలో విఫలం: హరీశ్‌రావు

నంగునూరు, జూన్ 9: వానాకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. విత్తనాలకు కొరత లేకుండా చూడటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలో రైతు నాగేంద్రం సాగుచేసిన ఆయిల్ పామ్ మొదటి పంట కోత పనులు ఆదివారం చేపట్టగా.. హరీశ్‌రావు ఆ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. పంట బోనస్ హామీ బోగస్‌లా మారిందని విమర్శించారు. కేవలం సన్న వడ్లకే బోనస్ అనడం మాట తప్పడమేనన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. అలాగే, పామాయిల్ దిగుమతిపై తొలగించిన సుంకాన్ని మళ్లీ విధించాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ రైతులను ప్రోత్సహించాలన్నారు.



ఆయిల్ పామ్ గెలను పరిశీలిస్తున్న హరీశ్‌రావు

టేబుల్ టెన్నిస్ పోటీల్లో సర్వజ్ఞ విద్యార్థిని ప్రతిభ



ఖమ్మంస్పోర్ట్స్, జూన్9: ఇటీవల నగరంలో జరిగిన జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ పాఠశాలలో 6వతరగతి చదువుతున్న గౌరిశెట్టి చార్విక్ ప్రథమ బహుమతి సాధించాడని పాఠశాల డైరెక్టర్లు రాజావాసిరెడ్డి నాగేంద్రకుమార్, నీలిమ తెలిపారు.ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందనసభలో చార్విక్‌ను అభినందించారు. పాఠశాలలో చదువుతో పాటు వారిలోని సృజనాత్మ కతను వెలికి తీస్తామని అన్నారు. భవిష్యత్ పోటీలలో రాణించి జిల్లాకు ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

అంగన్‌వాడీ లబ్ధిదారులకు మురిగిన కోడిగుడ్లు

ఊట్కూర్‌లో సంఘటన

కామేపల్లి,జూన్9: అంగాన్‌వాడీ కేంద్రాల్లో మురిగిన కోడిగుడ్ల పంపిణీ చేస్తున్నారు. చిన్నారులకు, గర్భిణులకు పంపిణి చేసిన గుడ్లలో చాలా వరకు మురిగిపోతున్నాయి. కామేపల్లి మండలం ఊట్కూర్‌లోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలోని చింతల సుమతి అనే గర్భిణికి గుడ్లు పంపిణీ చేశారు. ఆమె తొలుత ఓ గుడ్డును పగలగొట్టి చూడగా గుడ్డు మురిగిపోయి ఉంది. ఇంకో గుడ్డును కూడా పగలగొట్టగా అది కూడా మురిగిపోయింది. ఇలా కోడిగుడ్లు మురిగిపోయి ఉంటే ఎలా తింటారని ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే గుడ్లతోపాటు కందిపప్పు, ఇతర ఆహర పదార్థాల నాణ్యత కొరవడుతున్నాయని లబ్ధిదారులు చెబుతున్నారు. గుడ్ల పంపిణీలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా?.. లేక అంగన్‌వాడీ కార్యకర్తదా? అనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్న పొరపాటు జరిగిన చిన్నారుల ఆరోగ్యాంతో చెలగాటమాడినట్లు అవుతుంది. కేంద్రాలకు వచ్చే పౌష్టికాహరం నాణ్యత విషయంలో అధికారులు శ్రద్ధ తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



మురిగిన కోడిగుడ్లు

ఖాళీప్లాట్లు శుభ్రపడుతున్నాయి

నోటీసులకు స్పందిస్తున్న యజమానులు

ఖమ్మంకార్పొరేషన్, జూన్9: నగరంలోని ఖాళీప్లాట్ యజమానులకు నగరపాలకసంస్థ అధికారులు నోటీసులు ఇస్తుండటంతో వారు స్పందిస్తున్నారు. ఖాళీప్లాట్లలో పిచ్చి మొక్కలు పెరిగి, మురుగునీటికి ఆవాసాలుగా మారుతుండటంతో నగరపాలకసంస్థ అధికారులు వాటిపై ప్రత్యేకదృష్టి పెట్టారు. నగరపాలకసంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి ఖాళీప్లాట్ల యజమానులకు నోటీసులు ఇచ్చి, జరిమానాలు విధించాలని ఆదేశించటంతో సిబ్బంది చర్యలకు ఉపక్రమించారు. తొలుత నోటీసులు ఇవ్వటంతో ఖాళీప్లాట్ల యజమానులు తమ స్థలాలను శుభ్రం చేయిస్తున్నారు. ఆదివారం నగరంలోని 4వ డివిజన్‌లో ఒక యజమాని తన ఖాళీప్లాటులో పిచ్చిమొక్కలు పెరగటంతో వాటిని తొలగించాడు. నగరంలో 1500కు పైగా ఖాళీప్లాట్లు ఉన్నట్లు నగరపాలకసంస్థ అధికారులు గుర్తించగా. నగరపాలకసంస్థ అధికారులు ఇప్పటికే 750 మందికి నోటీసులు జారీచేశారు.





ఖాళీప్లాట్‌ను శుభ్రం చేయిస్తున్న యజమానులు

వైభవంగా అంకమ్మతల్లి తిరునాళ్లు

సత్తుపల్లిరూరల్, జూన్9: సత్తుపల్లి మండలం చెరుకుపల్లిలో వేంచేసియున్న అంకమ్మతల్లి ఆయంలో ఆదివారం తిరునాళ్ల మహోత్సవం అంత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామప్రజల బంధు మిత్రులతో పాటు చుట్టుపక్కల ప్రజలు తండోపతండాలు రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లికి పూజలు

ముదిగొండ, జూన్9: ముదిగొండ మండలం వనంవారి క్రిష్టాపురం గ్రామంలో ఆదివారం పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలు సమర్పించిన మొక్కులు తీర్చుకున్నారు. పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సొసైటీ చైర్మన్ తుపాలకుల యలగొండస్వామి, మాజీ సర్పంచ్ రమాదేవి, బొర్రా శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

వైష్ణవ సేవాసంఘ రజతోత్సవాన్ని విజయవంతం చేయండి



సత్తుపల్లిరూరల్, జూన్9: తెలంగాణ రాష్ట్ర శ్రీవైష్ణవ సేవాసంఘం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చేనెల 20న హైదరాబాద్‌లో నిర్వహించే రజతోత్సవాలను విజయవంతం చేయాలని ఆసంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు హాజరువుతారన్నారు.. ఏటా 10వతరగతి, ఇంటర్ ఫలితాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన శ్రీ వైష్ణవ విద్యార్థులకు సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు తమను 9949299622ద్వారా సంప్రదించాలని కోరారు.

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తల్లాడ, జూన్9: విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, గృహజ్యోతి పథకం ద్వారా ఉపాధి కోల్పోయిన బిల్‌కలెక్టర్లను ఆదుకోవాలని రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎం.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం తల్లాడలో కోటగిరి రంగారావు మీటింగ్ హాల్‌లో యూనియన్ సమావేశం తుమ్మల ప్రకాశరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో అనేక ఏళ్లుగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని ప్రస్తుత ప్రభుత్వ యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. సోమవారం వరంగల్ సీఎండీని కలిసి డిమాండ్లను తెలియజేయనున్నట్లు అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. జిల్లా కార్యదర్శి కె.నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు ఉగ్గం వెంకటేశ్వర్లు, గురునాథం, అశోక్ పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయాన్ని గౌరవించి పరిపాలించాలి

సత్తుపల్లి, జూన్9: తాను తప్ప ఈ దేశానికి దిక్కెవ్వరూ లేరని ప్రగల్భాలు పలికి 400సీట్లు దక్కించుకోలేకపోయిన మోదీ ప్రజాభిప్రాయాన్ని గౌరవించి పరిపాలించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కోరారు. ఆదివారం సత్తుపల్లి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని కాపాడుతూ సుపరిపాలన అందించాలని, లేదంటే బీజేపీ తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ పదేళ్ల మోదీ పాలనలో మతం పేరుతో దేశంలో పాలన సాగించారని, ఇప్పటికైనా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ పేద ప్రజల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. రైతుల కోసం తెచ్చిన నల్లచట్టం రద్దుచేసి ప్రజాస్వామ్య రక్షణకు, లౌకికవాద పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో రామకృష్ణ, యోబు, వీరభద్రం, రాజు, తిరుపతమ్మ, కుమారి, రాజమ్మ, రాములమ్మ, శ్రీను, సత్యనారాయణ, యాకూబ్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బిలీఫ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం



మందులను అందిస్తున్న రమాజ్యోతి

ఖమ్మంకలెక్టరేట్, జూన్9: లీఫ్ చారిటబుల్ ట్రస్ట్, బిలీఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 55వ డివిజన్, రైతుబజారు ఎదురు హెల్త్‌క్యాంపు నిర్వహించారు. లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మేడింపూడి రమాజ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఇళ్లలో మహిళలు, నిరుపేదలు పనొత్తిడితో ఆరోగ్యసమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జబ్బుల పరిస్థితి తీవ్రం అయిన తర్వాతే ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి కోసం వారి వీధిలో ఇంటి గుమ్మం వరకు వైద్యసేవలను విస్తృత పరచాలన్న సంకల్పంతో ఉచితంగా శిబిరాలను నిర్వహిస్తోన్నట్లు చెప్పారు. జనరల్, గైనిక్ వివిధ విభాగాల్లో నిష్ణాతులైన డాక్టరు వైద్య బృందాలతో ప్రజలకు ఆరోగ్యపరీక్షలను నిర్వహించారు. అనంతరం షుగర్, బీపీ పరీక్షలకు, ఇతర ఆరోగ్య సమస్యలకు ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందంతో పాటు 55 వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి సుధాకర్, ప్రముఖులు నరసింహ రావు, శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వీహెచ్‌పీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం



ఖమ్మంసాంస్కృతికం, జూన్9: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం ఎన్నెస్పీ క్యాంపు రామాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. వీహెచ్‌పీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇటీవల జరిగిన హనుమాన్ జయంతి నుంచి వచ్చే ఏడాది రానున్న హనుమాన్ జయంతి వరకు ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో హనుమాన్ చాలీసా, గోవింద నామాల భజన కార్యక్రమం నిర్వహించేందుకు పూనుకున్నారు. కార్యక్రమంలో మొదటగా ఎన్నెస్పీ క్యాంపు రామాలయంలో హనుమాన్ చాలీసా నిర్వహించారు.

రామోజీరావు మృతికి పలువురి నివాళి



వైరాలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు, కమ్మజన సేవసమితి నాయకులు, తల్లాడలో నివాళులర్పిస్తున్న యూత్‌క్లబ్ సభ్యులు

వైరా, జూన్ 9: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం పట్ల వైరాలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కమ్మజన సేవసమితి నాయకులు సంతాపం ప్రకటించారు. టీడీపీ కార్యాలయంలో, కమ్మవారి కల్యాణ మండపంలో రామోజీరావు సంతాప సమావేశాలను నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకూరి చలపతిరావు, పట్టణ అధ్యక్షుడు మన్నేపల్లి ప్రదీప్, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కమ్మవారి కల్యాణ మండపంలో కూడా రామోజీరావు చిత్రపటానికి మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్‌రావు, కమ్మజన సేవసమితి అధ్యక్షుడు చింతనిప్పు వెంకటయ్య, పొడపాటి నాగేశ్వరరావు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు.

టీడీపీ నాయకుల సంతాపం

ఖమ్మం రూరల్: రామోజీరావు మృతి ఖమ్మం రూరల్ మండలంలోని టీడీపీ పార్టీ నాయకులు ఆదివారం సంతాపం తెలిపారు. మండలపార్టీ అధ్యక్షుడు సాన బోయిన శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయుడుపేటలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు.

రామోజీరావుకు నివాళులు

తల్లాడ:చెరుకూరి రామోజీరావుకు ఆదివారంరాత్రి తల్లాడలో అభిమానులు నివాళులర్పించారు. బాలభారతి విద్యాలయంలో దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రామోజీరావు సంతాప కార్యక్రమం జరిగింది. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. రామోజీరావును స్మరిస్తూ గాయకుడు దాసరి కృష్ణారావు స్వయంగా గేయాన్ని రచించి ఆలపించారు. కార్యక్రమంలో కేఎస్ఎం కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, ప్రధానోపాధ్యాయురాలు కోటగిరి రాధ, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గిదేవర అజయ్‌కుమార్, గుడిపల్లి రాంబాబు, సైదులు, గాదె కృష్ణారావు, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, సభ్యులు మేడి రామారావు, మూలగుండ్ల నాగేశ్వరరావు, దుగ్గిదేవర ముత్యాలరావు, కటికి శ్రీనివాసరావు, తుటారి సాయికిరణ్, బెల్లంకొండ సైదులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ కొల్లి అనుదీప్

నేలకొండపల్లి, జూన్9: గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి సీపీఎం కార్యాయంలో ఆదివారం నిర్వహించిన నెలనెలా ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. మొత్తం 193 మందికి వైద్యశిబిరంలో వైద్య సేవలందించారు. మధుమేహం, బీపీ తదితర వ్యాధులకు 124 మంది రోగులకు ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యుడు కొల్లి అనుదీప్, యండి, జనరల్ వైద్య సేవలందించారు. ఎముకలు, కీళ్ళ ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ మేదరమెట్ల అనిల్‌కుమార్ 42 మందికి, శరత్ మాక్స్‌విజన్ వారు 27మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. నెలకు సరిపడా షుగర్, బీపీమాత్రలను కేవలం రూ.100లకే అందించారు. షేక్. తానీషా, షేక్.జమాల్, నాగేశ్వరరావు, పుష్పలత సహకరించిన వారిలో ఉన్నారు. గంగాధరరావు సేవా కమిటీ సభ్యులు కేవీ రెడ్డి, మంకెనపల్లి నర్సింహారావు, సామాల మల్లికార్జునరావు, కట్టికోల వెంకన్న, యరదేశి నర్సింహారావు తదితరులు వాలంటీర్లుగా పనిచేశారు.

నీట్ పరీక్షలపై సమగ్ర విచారణ చేపట్టాలి

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 9: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యంగా దేశ వ్యాప్తంగా 24లక్షల మంది వైద్య విద్యార్థుల విద్యను గందరగోళంలోకి నెట్టిందని నీట్ పరీక్షలపై సమగ్ర విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా నీట్‌లో జాతీయ స్థాయి మొదటి ర్యాంకు 67మందికి వచ్చిందన్నారు.

అపూర్వ సమ్మేళనం

వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థుల ఆత్మీయ కలయిక





1973-75లో మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు, 1689-92లో ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు



కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 పదోతరగతి చదివిన విద్యార్థులు



కామేపల్లి మండల పరిధిలోని ఎంజేపల్లి ఉన్నత పాఠశాలలో 2004-05 పదోతరగతి చదివిన విద్యార్థులు

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ఖమ్మంమామిళ్లగూడెం,జూన్9: 35డివిజన్ కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో మోతీనగర్‌లో మహిళల ఉపాధికోసం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. జనశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో 25 మంది మహిళలకు మూడు నెలలుగా శిక్షణ ఇచ్చారు. అనంతరం మహిళలు ఉపాధి పొందేలా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేశ నరసింహారావు, జన శిక్షణ సంస్థ డైరెక్టర్ రాధాకృష్ణ, సీపీఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాస్‌రావు, త్రీటౌన్ కార్యదర్శివర్గ సభ్యులు వజనేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, భూక్యా శ్రీనివాస్‌రావు, సిద్దిల రాజు, తమ్మినేని రంగారావు, వేస్క అమీనా, వెల్లంపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు

పంగిడి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ కోత

రఘునాథపాలెం, జూన్9: పంగిడి సబ్‌స్టేషన్ పరిధిలోని దొనబండ ఫీడర్ సోమవారం మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని మంచుకొండ సెక్షన్ ఇంజనీరింగ్ అధికారి ప్రకటించారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కరెంట్ కోతలు ఉంటాయని ప్రకటించారు. వ్యవసాయ, గృహ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలండి

సత్తుపల్లిరూరల్, జూన్9: ఈనెల 12న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి పార్టీలకతీతంగా భారీగా తరలాలలని టీడీపీ సీనియర్ నాయకులు పోట్రు వెంకటరామారావు పిలుపునిచ్చారు. ఆదివారం సత్తుపల్లిలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసేక్రమంలో కార్యకర్తలు క్షేత్రస్థాయి నుంచి పనిచేయాల్సి ఉంటుందని, కలిసివచ్చిన రాజకీయ పక్షాలు సైతం తమతో కదిలి రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కామేపల్లి సొసైటీలో విత్తనాల కొరత

కామేపల్లి, జూన్ 9: కామేపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో వడ్ల విత్తనాల కొరత ఏర్పడింది. రైతులు నాలుగు రోజులుగా సొసైటీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. సొసైటీలో విత్తనాలు అయిపోయాని సిబ్బంది రైతులను వెనక్కి పంపుతున్నారు. విత్తనాల కొరత ఏర్పడిందా లేకా సరఫరాలో సొసైటీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా అనే సందేహం ఏర్పడుతుంది. సొసైటీలో విత్తనాలు లేకపోవడంతో రైతులు ప్రెవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విత్తనాలు కామేపల్లికి సరఫరా అయ్యే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

చింతకాని, జూన్ 9: గ్రామ పంచాయతీ సిబ్బందికి ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అమర్లపూడి అప్పారావు కోరారు. ఆదివారం మండల పరిధిలోని నాగులవంచలో ఐఎఫ్‌టీయూ సంఘ సమావేశం నిర్వహించారు. జూన్ 16వ తేదీన ఐఎఫ్‌టీయూ జిల్లా 5వ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు, ఆడపు కోటేశ్వరరావు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, బాష, జయ, పద్మ పాల్గొన్నారు.

నవ్య

కుటుంబ కదంబం

పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. జ్యోతి శ్రీవాస్తవ పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.



ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్స్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్స్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్స్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనిపించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

> ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్ట్‌లకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్ ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పడం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్‌ఆర్‌ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్పై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

నవ్య | చిత్రజ్యోతి

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట 'సింహ'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.

తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మ కల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.

భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు.

తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.



క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at "Aamoda Press" at Plot No. 112, IDA, Khanapuramhaveli, Khammam, Tel. No. 08742-247915, Editor: K. Srinivas.
RNI No: APTEL/2004/11932 Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.


Happy Birthday
నందమూరి
బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
GREEN METRO MOVIES ప్రొడ్యూసర్
బొడ్డు రవిశంకర్‌రావు అధ్యక్షులు
కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ


నందమూరి వంశాంకురం..
తారకరాముని అంశాంకురం..
నటసింహం.. రాజకీయ రణసింహం..
అన్స్టాపబుల్ అన్న మాటకి అసలైన నిదర్శనం..
ఎవర్ గ్రీన్ అన్న పదానికి నిండైన ప్రతిరూపం..
నిక్కచ్చికీ నిజాయితికి నిలువెత్తు నిజరూపం..
కథానాయకుడి నుంచి మహానాయకుడై
ఎదిగిన విశ్వరూపం..
తెలుగు అక్షరానికున్నంత అందం..
తెలుగు భాషకున్నంత దర్పం..
కలబోసి వెలుగుతున్న తెలుగుతేజం..
సినిమారంగంలో ఉండి
తొలి హాట్రిక్ శాసనసభ్యులు...
నందమూరి బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
- WITH BEST WISHES -
KOMMINENI VENKATESWARA RAO
KANAKADURGA ARTS
B. SUDHAKAR NAIDU
KURNOOL
D. RAKESH CHOUDARY
TIRUPATI


ఈ చిత్రం ముగింపు ఎవ్వరికీ చెప్పవద్దు !
NVR CINEMA
PASSION STUDIOS
THE ROUTE
think
నా పేరు "మహారాజ"
నేను సెలూన్ షాపు నడుపుతున్నాను
నా "లక్ష్మి" పోయిందని పోలీస్ కేసు పెట్టాను
ఎవరా "లక్ష్మి" తెలుసుకోవాలంటే
తప్పక చూడండి !
విజయ్ సేతుపతి ప్రతిష్ఠాత్మక 50వ చిత్రం
మహారాజ
WRITTEN & DIRECTED BY NITHILAN SAMINATHAN
IN TELUGU & TAMIL
IN THEATRES JUNE 14TH
ANDHRA PRADESH & TELANGANA RELEASE BY : NVR CINEMA - 79895 67742, 99669 63111


SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS PRESENTS
FORTUNE FOUR CINEMAS
TEAM NBK 109
ముచ్చటగా మూడోసారి అత్యంత భారీ మెజారిటీతో
అఖండ విజయం సాధించిన
మా నందమూరి బాలకృష్ణ గారికి శుభాకాంక్షలు
SMOKING IS INJURIOUS TO HEALTH